

• ఇదేం ఎంపిక.. మీరేం ఎమ్మెల్యే ?



నల్లగొండ జిల్లా అర్వపల్లి మండలం రామన్నగూడెంలో పథకాల లబ్ధిదారుల ఎంపికలో తప్పులపై ఎమ్మెల్యే సామేల్‌ను నిలదీస్తున్న స్థానికులు



• పేర్లు చదవొద్దు.. ఆపండి

మహబూబాబాద్ జిల్లా బయ్యారం గ్రామసభలో పథకాల అమలులో పారదర్శకత పాటించడం లేదంటూ గ్రామస్థుల ఆందోళన, వేదిక వైపు దూసుకొస్తున్న ప్రజలను అడ్డుకుంటున్న పోలీసులు

ప్రజాపాలన, సంక్షేమ పథకాల అమలు కోసమంటూ ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామసభలు రణరంగాలన్ని తలపిస్తున్నాయి. ప్రజాప్రతినిధులు, అధికారులు అర్హుల ఎంపికలో పారదర్శకత పాటించడం లేదంటూ జనం తిరుగుబాటు చేస్తున్నారు. ఎక్కడికక్కడ నిలదీస్తూ సభలను బహిష్కరిస్తున్నారు. పోలీసుల పహారాలో ఇష్టమొచ్చిన పేర్లను చదువుతున్నారంటూ అన్ని జిల్లాల్లో మహిళలు, రైతులు, నిరుద్యోగులు, యువకులు ముక్తకంఠంతో నిలదీస్తున్నారు. అధికార పార్టీ నేతల కనుసన్నల్లో జరిగే సభలను అంగీకరించే ప్రసక్తే లేదని తేల్చిచెబుతున్నారు. చాలా గ్రామాల్లో నిరసనకారులను పోలీసులు అరెస్టు చేయడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గ్రామగ్రామాన పింఛన్ ఇప్పించాలని వేడుకునే అవ్వ, నిలువ నీడ కల్పించాలని వేడుకునే మహిళ, రైతు బంధు ఏమాయె సారూ అంటూ నిలదీసే అన్నదాతల ఆక్రందనలతో సభలన్నీ రసాభాసలుగా మారాయి. అరెస్టులు, బెదిరింపులకు తలొగ్గే ప్రసక్తే లేదంటూ సబ్బండ వర్గాలకు బీఆర్ఎస్ నేతలు, ప్రజాప్రతినిధులు అండగా గళమెత్తారు.

• అదరం.. బెదరం.. వదలం



హనుమకొండ జిల్లా కమలాపూర్‌లో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి స్టేజీ కింద నుంచి ప్రశ్నిస్తుండటంతో రాళ్లు, టమాటాలు విసిరిన కాంగ్రెస్ నాయకులు

• పింఛన్ ఇప్పించున్రి సారూ.. దండం పెడ్త



సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం కడవేర్గు గ్రామసభలో పింఛన్ జాబితాలో పేరు లేదంటూ విలపిస్తున్న వృద్ధురాలు బాలమ్మ

• ప్రశ్నిస్తే ఆగ్రహం.. నిలదీస్తే దౌర్జన్యం



హనుమకొండ జిల్లా కమలాపూర్ గ్రామసభలో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి మీదికి దూసుకొస్తున్న కాంగ్రెస్ నాయకులు, అడ్డుకుంటున్న పోలీసులు

• అరెస్టులతో ఉక్కుపాదం




జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం మొగిలిపేట గ్రామసభలో నిరసన తెలిపిన మాజీ సర్పంచ్ నాగరాజును అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

• నిరసనల హోరు... జనం పోరు



సంగారెడ్డి జిల్లా కంది గ్రామ పంచాయతీ ఆవరణలోని సెల్ టవర్ ఎక్కుతున్న మహ్మద్‌ను కిందకు దింపుతున్న పోలీసులు

• తప్పుల తడక జాబితాను ఒప్పుకోం



కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా గోలేటి గ్రామసభలో పథకాల జాబితాలో తప్పులపై డీపీవో భిక్షపతిని నిలదీస్తున్న బీఆర్ఎస్ మాజీ జడ్పీటీసీ అజ్మీరా బాబురావు

• గో బ్యాక్..కాంగ్రెస్ గో బ్యాక్



యాదాద్రి జిల్లా గుండాల మండలం వంగాల గ్రామంలో ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న యువకులు, అడ్డుకుంటున్న పోలీసులు



• జనం జగడం... రణరంగం

మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు గ్రామసభలో అర్హుల ఎంపికలో తప్పులు జరుగుతున్నాయంటూ అధికారులను నిలదీస్తున్న గ్రామస్థులు

• మరీ ఇంత అన్యాయమా సారూ!



యాదాద్రి జిల్లా మోటకొండూరు మండలం ముత్తిరెడ్డిగూడెంలో ఏ ఒక్క సంక్షేమ పథకం జాబితాలోనూ తన పేరు లేకపోవడంతో రోదిస్తున్న కడమంచి పెద్దముత్తమ్మ

• కడుపు మండింది.. టెంట్ కూలింది



సూర్యాపేట జిల్లా కోదాడ మండలం రామలక్ష్మీపురంలో అర్హుల పేర్లు జాబితాలో లేవంటూ గ్రామస్థుల నిరసన, టెంట్ కూల్చిన జనం

• మా పేర్లెక్కడ.. మీ పద్ధతి ఎక్కడ?



నిజామాబాద్ జిల్లా మాక్లూర్ మండలం మాణిక్‌బండార్ గ్రామసభలో ప్రవేశపెట్టిన జాబితాల్లో తమ పేర్లు ఎందుకు లేవంటూ అధికారులను నిలదీస్తున్న గ్రామస్థులు

• అంధకారం.. అయోమయం



ములుగు జిల్లా వాజేడు మండలం మొరుమూరులో రాత్రి వేళ సెల్‌ఫోన్ లైట్ల వెలుగులో దరఖాస్తులు స్వీకరిస్తున్న పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది

• పక్షపాతం వీడండి... పథకాలు ఇవ్వండి



కామారెడ్డి జిల్లా గోపాల్‌పేట్‌లో పథకాల ఎంపికలో పేదలకు అన్యాయం చేయొద్దని ఆగ్రహం వ్యక్తం చేస్తున్న స్థానికులు

• గజిబిజి జాబితాలపై జగడం



జోగుళాంబ గద్వాల జిల్లా మానవపాడులో పథకాల జాబితాలో అన్యాయం జరిగిందంటూ అధికారులతో వాగ్వాదానికి దిగిన స్థానికులు

• రణరంగం... రసాభాస



వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలం కొడ్డిమాట్‌తండాలో ఘర్షణ పడుతున్న బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు